www. aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
adikavi Nannaya University
9701293231

తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు — సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్ — ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక :19 | 15-02-2021 | పుటలు : 4

## వాలంటైన్



క్రీ.శ.269 - 70 ప్రాంతంలో రోమన్ సామ్రాజ్యాన్ని రెండవ క్లాడియస్ పాలించేవాడు. స్వల్ప కాలంలోనే తన స్వభావంతో 'క్రూర క్లాడియస్' అన్న అపకీర్తి కూడా మూటగట్టుకున్నాడు. ఆ రాజుకి సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఎక్కువ. అందుకే సైన్యం నిత్యం యుద్ధం చేయాల్సి వచ్చేది. ఏడాది పొడవునా యుద్ధభూమిలో ఉండటం వల్ల సైన్యంలో పనిచేసే వారి జీవితాలు మరీ ఘోరంగా తయారయ్యాయి. దానితో యువకులు అటు వైపు ఆసక్తి చూపటం మానేశారు. ఫలితంగా సైన్యంలో పనిచేసే వారి సంఖ్య తగ్గిపోయింది. దేశంలోని యువకులు తమ కుటుంబాల్ని విడిచి రావడానికి ఇష్టపడక పోవటమే సైనికుల కొరతకు కారణమని భావించిన క్లాడియస్ దేశంలో నిశ్చితార్థాలు, పెళ్ళిళ్ళ పైన ఆంక్షలు పెడుతూ చేశాడు. యువకులు తమ ప్రియురాళ్లకు దూరంగా ఉంటూ విరహవేదనను పొందేవారు. రాజును ఎదిరించే ధైర్యం కూడా ఎవరికీ లేకపోయింది. ఆ సమయంలో వాలంటైన్ అనే క్రైస్తవ మత బోధకుడు ప్రేమికులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అంగీకరించలేక పోయాడు. యువకులకు ప్రత్యేకించి సైనికులకు రహస్యంగా పెళ్ళిళ్ళు చేసేవాడు. ఆ విషయం క్రమంగా బయటకు తెలిసింది. చివరకు క్లాడియస్ చెవిలోపడింది. కోపోద్రిక్తుడైన క్లాడియస్ వాలంటైన్‌ను బంధించి జైల్లో పెట్టించాడు. ఆపైన ఉరి తీయమని ఆదేశించాడు. కారాగారంలో ఉండగా జైలు అధికారి కుమార్తెతో ప్రేమలో పడ్డాడు వాలెంటైన్. అంధురాలయిన ఆమెకు చూపు రావాలని రోజూ ప్రార్థించేవాడు. ఉరి తీయడానికి ముందు రోజు తన ప్రేమను తెలుపుతూ గోడ పైన లేఖ రాస్తూ చివరిగా... "ఫ్రమ్ యువర్ వాలంటైన్" అని రాశాడు. అవే అతని చివరి మాటలు. ఆమెకు ఆ తర్వాత చూపు వచ్చి ఆ మాటల్ని చదవగలిగిందని చెబుతారు. వాలెంటైన్ చనిపోయిన తర్వాత కూడా అనేక తరాల వారు ఆయన గురించి కథలుగా చెప్పుకునేవారు. తరువాత రెండు శతాబ్దాలలో క్యాథలిక్ చర్చి ఆయనకు సెయింట్ బిరుదునిచ్చింది. ఆయన మరణించిన రోజు ఫిబ్రవరి 14న ఒక పండగలా చేసుకోమని ప్రకటించింది. నాటినుంచి వాలంటైన్ ప్రేమికులకు ఆరాధ్యుడయ్యాడు.


# సైన్స్ పరిశోధనలకు ప్రాధాన్యం పెరగాలి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**10.02.21 (మీడియాసెల్)** సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, యువతలో పరిశోధనలపై ఆసక్తి పెంచే విధంగా గురువులు బోధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో రెండు రోజుల నేషనల్ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్ షాప్‌ను బుధవారం వీసీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. "జీవక్రియ-భావ నలు, నియంత్రణ మరియు అనువర్తనాలు" అనే అంశంపై ఈ లెక్చర్ వర్క్‌షాప్‌కు కన్వీనర్‌గా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆచార్యులు కె.మురళిధర్, కోఆర్డినేటర్‌గా స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి డా.పి.విజయనిర్మల వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జీవన వ్యవస్థలలో జీవక్రియ రంగంలో అభివృద్ధి, పురోగతిని పరిశీలిస్తే, జీవక్రియ, నియంత్రణ, దాని అనువర్తనాల ప్రాథమిక విషయాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించాల్సిన అవసరముందని అన్నారు. జీవక్రియ-భావనలు, నియంత్రణ మరియు అనువర్తనాలపై అవగాహన కల్పించేందుకు నేషనల్ సైన్స్ అకాడమి, స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ విభాగాలను వీసీ అభినందించారు. కన్వీనర్ ఆచార్య మురళీధర్ మాట్లాడుతూ జీవక్రియ భావనలు, ఎంజైములు, జీవక్రియ యొక్క హార్మోన్ల నియంత్రణ అనే అంశాలపై ఉపన్యసించారు. పర్యావరణ కారకాలలో జీవక్రియ మార్పులు, మొక్కల ఇంద్రియాలు అనే అంశంపై ఆచార్య పి.బి.కవికిషోర్ వివరించారు. వర్క్ షాప్ నిర్వాహకులకు అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, డా.ఎ.మట్టారెడ్డి, ఆచార్య వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్ వర్మ, విభాగాధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు



బురదలోన ఉంటున్నా
తరగదు పద్మం విలువ...

మూర్ఖులు ముంచేస్తున్నా
మునగదు జ్ఞానం విలువ...

అసలు సిసలు
పసవుంటే అడ్డుకునేదెవరు?!!

– ఆచార్య సి.నారాయణరెడ్డి.

# సత్యాన్వేషణకు పాటుపడదాం

## జవహర్ లాల్ నెహ్రూ చైర్ ప్రొఫెసర్ కె.మురళీధర్

**11.02.21 (మీడియాసెల్)** ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో సత్యాన్ని అన్వేషించడం అనేది చాలా కష్టమైన, కీలకమైన ప్రక్రియ అని జవహర్ లాల్ నెహ్రూ చైర్ ప్రొఫెసర్ కె.మురళీధర్ అన్నారు. "జీవక్రియ-భావనలు, నియంత్రణ మరియు అనువర్తనాలు" అనే అంశంపై నిర్వహించిన నేషనల్ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్ షాప్ గురువారంతో ముగిసింది. వర్క్ షాప్ కన్వీనర్, జవహర్ లాల్ నెహ్రూ చైర్ ప్రొఫెసర్ కె.మురళీధర్ మాట్లాడుతూ భారతీయులకు ఎంతో అపారమైన శాస్త్ర సాంకేతిక విజ్ఞానం సమర్థవంతంగా ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు అందుతాయని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల నాగరికత మరియు సైన్స్ ప్రభావం మిగిలిన దేశాలపై ఉంటుందని దానిలోని సత్యాన్ని అన్వేషించి వాస్తవాన్ని ప్రపంచానికి తెలియజేసిన నాడే సైన్స్ పూర్తిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎన్నో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిశోధనలు, ప్రయోగాలు ఆరంభంలో విజయాలు సాధించిన తరువాత కాలంలో సత్యాన్వేషణలో నిలబడలేకపోయాయని చెప్పారు. సమాజంలో ఉన్న ఆచార సంప్రదాయాలను కొనసాగించడం కాకుండా వాటి మూలాలను గ్రహించి వాస్తవాలను వెలుగులోనికి తీసుకురావాల్సిన బాధ్యత భావి పరిశోధకులకు ఉందని తెలిపారు. తరువాత "జీవక్రియ మార్పులు, భావనలు కాటాబోలోమిక్స్" అనే అంశంలపై ఆచార్య సి.వెంకటరమణ, క్యాన్సర్ కణాలలో జీవక్రియ మార్పులు" అనే అంశంపై డా.విశ్వనాథ్ పాట్వాలా ఉపన్యసించారు. సాయంత్రం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్‌ను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసిన నిర్వాహకులను అభినందించారు. విశ్వవిద్యాలయంలో సైన్స్ సదస్సులు, కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. నేషనల్ సైన్స్ అకాడమి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలో నిర్వహించాలని తెలియజేశారు. కోఆర్డినేటర్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ రెండు రోజుల లెక్చర్ వర్క్ షాప్ కు సహకరించిన వీసీ మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ టి.అశోక్, విశ్వవిద్యాలయ అధికారులు, నేషనల్ సైన్స్ ఆచార్యులకు కృతజ్ఞతలు తెలిపి, అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, విభాగాధ్యాపకులు డా.పి.విజయ నిర్మల, డా.ఎ.మట్టారెడ్డి, డా.డి.కళ్యాణి, డా.ఐ.జె.ఎన్.పద్మావతి, డా.కె.కమలాకరరావు, డా.కె.సతీష్ కుమార్, డా.జె.బి.చంద్రమౌళి, డా.ఎస్.మురళీమోహన్, డా.డి.ఎన్.ఆర్.ఎస్ ప్రకాష్, డా.డి.శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య మురళీధర్



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య టి.అశోక్

# పరీక్ష విభాగాన్ని పరిశీలించిన వీసీ



పరీక్ష విభాగాన్ని పరిశీలించిన వీసీ జగన్నాథరావు

**12.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని పరీక్ష విభాగాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. డిగ్రీ, పీజీ పరీక్ష విభాగాలను, పరీక్ష నిర్వహణ విభాగాలను ఆయన పరిశీలించారు. పరీక్షలకు సంబంధించి ఆయా కారణాలతో విశ్వవిద్యాలయాన్ని వచ్చిన విద్యార్థులతో వీసీ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాలు తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో సుమారు లక్ష మందికి పైగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఫలితాలను అందించాల్సిన కీలకమైన బాధ్యతను పరీక్ష విభాగం నిర్వహిస్తుందని అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎంతో కీలకంగా, బాధ్యతగా ఉండే పరీక్ష విభాగంలో పనిచేసే సిబ్బంది పని తీరు అభినందనీయమని మరింత చురుగ్గా పనిచేయాలని చెప్పారు. ఆయా కళాశాలల నుండి విద్యార్థులు ఏ సమస్యలతో వచ్చిన వారి సమస్యలను వెంటనే పరిష్కరించి పంపించాలని సిబ్బందికి సూచించారు. పరీక్ష నిర్వహణ, ఫీజుల వసూళ్ళు తదితర విషయాలలో ఆయా కళా శాలల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్, సూపరింటెండెంట్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## ప్రేమించు ప్రేమకై...

'మానవుడు సంఘజీవి' అంటాడు అరిస్టాటిల్. మనిషి బుద్ధి జీవో, డబ్బు జీవో కూడా కాదు. ప్రాథమికంగా ప్రేమజీవి. బాల్యం నుంచి తల్లిదండ్రుల ప్రేమ, స్నేహితుల ప్రేమ, తన కుటుంబంలో భాగమైన భార్య, భర్త, పిల్లలు, ప్రకృతి... ఇలా ప్రేమ జీవితంలో ప్రధానమైన అంశం.

'ఆత్మవత్సర్వభూతాని' సమస్త ప్రాణులను ప్రేమించమని చెబుతోంది సనాతన ధర్మం! తోటివారిని ప్రేమించమని చెబుతుంది క్రైస్తవ ధర్మం! మిమ్మల్ని ప్రేమించని వారి పట్ల కూడా మీరు ప్రేమను కలిగి ఉండమని అంటోంది ఇస్లాం ధర్మం!

అవును.. ప్రేమించక పోతే మనిషికి ఉనికి లేదు. ఊపిరాడదు. ప్రేమించకపోయినా, ప్రేమను పొందలేకపోయినా మనిషి ఉండి కూడా లేనట్టే. అసలు ఆ ఊహే భరించరానిది. ప్రేమ అనేది జీవితంలో ఒకభాగం కాకపోతే అది మనసుమీద చాలా ప్రభావాన్ని చూపుతుంది మానసిక ఆరోగ్యం పాడవుతుంది. శారీరక ఆరోగ్యం సంక్షోభంలో పడుతుంది. క్రుంగుబాటు, ఆత్మహత్య ఆలోచనలు మొదలవుతాయి. ఒత్తిడి తీవ్రత అధిక రక్తపోటుకు కారణమవుతుంది. శరీరంలో ఆ మార్పు చివరకు డి.ఎన్.ఏ.స్వరూపాన్ని మార్చేసినా ఆశ్చర్యపోనక్కర లేదు. ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే ఆనందంగా ఉండాలి. ప్రేమిస్తూ ఉండాలి. ప్రేమను ఆస్వాదిస్తూ ఉండాలి. ప్రేమిస్తే పోయేదేముంది మహా అయితే తిరిగి ప్రేమిస్తారు.. అంటాడు ఒక సినీహీరో !

నీ విద్యుక్తధర్మాన్ని (డ్యూటీ) నీవు నిర్వర్తించడమే ప్రేమ.. అంటాడో పెద్దాయన !

పుష్కలమైన ప్రాణవాయువు, కడుపునిండా భోజనం, నీళ్ళు, కావలసినంత బ్యాంక్ బ్యాలెన్స్, ఆస్తులు ఉన్నంత మాత్రాన ఏ వ్యక్తి పరిపూర్ణుడు కాడు. అవన్నీ సమకూరితే ఎంతోకాలం నిక్షేపంగా బ్రతికేస్తాం. జీవించాలంటే మాత్రం, జీవితాన్ని ఆస్వాదించాలంటే మాత్రం ప్రేమ ఉండాల్సిందే! ప్రేమ జీవిత సత్యాన్ని తెలియ పరుస్తుంది, అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తుంది. మనల్ని మనం చూసే పద్ధతిని మారుస్తుంది. ఎదుటి మనిషిని చూసే విధానమూ మారుస్తుంది. ప్రేమ మీనుంచి మొదలై చివరికి మీకే చేరుతుంది. అందుకనే ప్రేమను ప్రేమించు ప్రేమకై...అనే కవి సూచనమేరకు ప్రేమను పంచుతూ జీవిద్దాం!

ఇతరుల హృదయాల్లో పవిత్రంగా
శాశ్వతంగా ప్రేమ నిలిచేలా జీవిద్దాం!!

## 10, 11వ తేదీల్లో స్పాట్ కౌన్సెలింగ్

**09.02.21 (మీడియాసెల్)** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ ప్రవేశాలకు నేడు, రేపు (10,11 తేదిల్లో) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం మగళవారం దీనికి సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు అనుబంధ కళాశాలల్లోని ఖాళీ ఉన్న పీజీ సీట్లు భర్తి కోసం స్పాట్ కౌన్సిలింగ్ ను నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థులు ఏ క్యాంపస్‌లో, ఏ కళాశాలలో సీటు కావాలో నేరుగా అక్కడికే వెళ్ళి ప్రవేశాలను పొందాలని తెలిపారు. నన్నయ సెట్ రాసిన విద్యార్థులు, రాయని విద్యార్థులు కూడా నియమించిన ఫీజులను చెల్లించి ఖాళీ సీట్లలో ప్రవేశాలను పొందవచ్చునని చెప్పారు. 12,13 తేదీలలో మేనేజ్మెంట్, సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లలో ప్రవేశాలను పొందవచ్చునన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో కొన్ని విభాగాలలో పరిమిత సీట్లలో ప్రవేశాలకు అవకాశం ఉందని అర్హత, ఆసక్తి గల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చునని తెలియజేసారు.

## అర్చన మృతి తీరని లోటు

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**09.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఉద్యోగినిగా పనిచేస్తున్న ముత్యాల అర్చన మరణం విశ్వవిద్యాలయానికి తీరనిలోటని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గత కొన్ని రోజులుగా కాలిన గాయాలతో రాజ మండ్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఆమె కన్నుమూశారు. దీనిపై విశ్వ విద్యాలయంలో మంగళవారం సంతాపసభను నిర్వహించారు. వీసీ, రిజిస్ట్రార్, అధికారులు, సిబ్బంది అర్చన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎనిమిదేళ్ల వివిధ విభాగాలలో అర్చన విధులు నిర్వహించారని మంచి ఉద్యోగినిగా గుర్తింపు పొందారని ఆమె మరణం విశ్వ విద్యాలయ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చివరి కాలంలో ఆమె ఎంతో బాధను అనుభవిస్తూ మరణించారని అటువంటి బాధను ఎవరికి రాకూడదని భగవంతున్ని ప్రార్థించాలన్నారు. ఏ ఒక్కరూ భూమిపై శాశ్వతంగా జీవించి ఉండరని, జీవించినంత కాలం అందరినీ ప్రేమిస్తూ మంచి అలవాట్లను కలిగి ఆనందంగా జీవించాలని తెలిపారు. కొన్నాళ్ళకు మనం జీవించి లేకపోయిన మన ప్రవర్తన, జ్ఞాపకాలు ఇతరుల మదిలో నిలిచి ఉంటాయని చెప్పారు. స్వల్ప కాలిక జీవితంలో ధనాపేక్ష, శత్రుత్వం, ఇగోలను పక్కనపెట్టి మనమంతా ఒకటే అని భావనతో జీవించాలని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ మాట్లాడుతూ తాను గతంలో రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు అర్చన ఎంతో చరుగ్గా తనకు అప్పగించిన పనిని పూర్తి చేసేవారని అటు వంటి వ్యక్తిని మనం కోల్పోవడం బాధాకరమని సంతాపాన్ని తెలిపారు. యూనివర్సిటీలో యూజీ ఎగ్జామినేషన్, డిస్పెచ్, అకౌంట్ విభాగాలలో అర్చన విధులు నిర్వహించారని అందరితో కలివిడిగా ఉండేవారని సహ ఉద్యోగులు, అధికారులు తమ భావాలను పంచుకున్నారు. అనంతరం అర్చన ఆత్మకు శాంతి చేకురాలని, వారి కుటుంబానికి ఆదరణ కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.



అర్చన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అధికారులు

## 17న ఇంజినీరింగ్ వెబినార్ బ్రోచర్ ఆవిష్కరణ

**12.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్టమెంట్ ఆఫ్ హుమానిటీస్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నేషనల్ వెబినార్‌ను నిర్వహిస్తున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం శుక్రవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. మేథో సంపత్తి హక్కులు సూచనలతో మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్" అనే అంశంపై నిర్వహించే ఈ వెబినార్‌కు విభాగాధ్యాపకురాలు డా.జి.కీర్తిమారిటా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వక్తలుగా సీనియర్ సైంటిస్టులు, సి.ఎస్.ఐ.ఆర్ ఇన్సిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ భునేశ్వర్ కు చెందిన డా.కె.జె.శంకరన్, డా.తోగాపూర్ పవన్ కుమార్ ఉపన్యసిస్తారని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కోర్సు కోఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ దీనిలో పాల్గొంటారని చెప్పారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.



వెబినార్ బ్రోచర్ ను ఆవిష్కరించిన వీసీ జగన్నాథరావు

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెరగాలి

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు




**11.02.21 (మీడియాసెల్)** మహిళా రక్షణ చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాలని, మహిళలను చూసే ఆలోచన విధానాలలో మార్పులు రావాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో "భారతదేశంలో మహిళ రక్షణ చట్టాలు (సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ)" అనే అంశంపై నేషనల్ వెబినార్ నిర్వహించారు. డిపార్టమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, యూనివర్సిటీ ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యాన జరిగిన ఈ వెబినార్‌కు కన్వీనర్లుగా ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం, పొలిటికల్ సైన్స్ విభాగాధ్యాపకురాలు డా.యామిని జ్యోత్స్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలపై ఉన్న ఆలోచన దృక్పథంలో మార్పు రావాలని తద్వారా మహిళలకు రక్షణ, మహిళ సాధికారత సాధ్యమవుతాయని అన్నారు. మహిళ రక్షణ కోసం దిశ యాప్‌ను ఆవిష్కరించిన నన్నయ విశ్వవిద్యాలయంలో మహిళ రక్షణ చట్టాలపై ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. తూర్పుగోదావరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డా.పి.పద్మావతి మాట్లాడుతూ మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, కన్వీనర్లు డా.కె.నూకరత్నం, డా.యామిని జ్యోత్స్న, ఉమెన్ సెల్ మెంబర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రతిభా వాణి

### పానుగంటి లక్ష్మీనరసింహారావు


(1865 - 1940)



రాజమండ్రికి దగ్గర్లోని సీతానగరం పానుగంటి వారి ఊరు. పేనువంటి భావానికి ఏనుగంటి రూపాన్ని ఇవ్వడం “సాక్షి వ్యాసాల” ద్వారా పానుగంటి వారి ప్రత్యేకత. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆయన సృష్టించిన పాత్రలు చిరస్మరణీయాలు. ఆయన వ్యాసాలు చదివి గుండెలనిండా నవ్వుకోని తెలుగువారు ఉండరు. ఆవకాయ నుంచి అద్వైతం వరకు, పరబ్రహ్మ నుంచి పచ్చ బొట్టు వరకు సాక్షి వ్యాసాలలో వ్యాఖ్యానం కాని విషయం ఏదీ లేదు. సాంఘిక, పౌరాణిక, చారిత్రక ఇతివృత్తాలతో ఆయన సుమారు 30 నాటకాలు రచించి ‘ఆంధ్ర షేక్స్పియర్’ అయ్యారు. కంఠాభరణం, రాధాకృష్ణ, పాదుకా పట్టాభిషేకం వారి ప్రసిద్ధ నాటకాలు. నాటకాల్లోని సంభాషణల్లో మాలోప్రాపిజం, స్పూనరిజం అనే హాస్యధోరణి ప్రవేశపెట్టి అద్భుతమైన హాస్యాన్ని సృష్టించారు. పిఠాపురంలో ఎక్కువ కాలం ఉన్నారు. తెలుగులో మంచి వచనం చదవాలంటే పానుగంటి వారి సాక్షి వ్యాసాలు చదవాలి. భాషలో లయవిన్యాసాన్ని సాధించిన రచయిత. ఆయన రచనల్లోని పాత్రలు తెలుగు నుడికారాలుగా శాశ్వతత్వాన్ని పొందాయి. అటువంటి మహా రచయితకు నన్నయ వాణి అక్షర నీరాజనాలు సమర్పిస్తోంది.

# శాస్త్ర విజయాలను మరువ కూడదు

## స్ఫూర్తి



జీవితంలో ఏం చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చినా, అది సరైన సమయంలో చేయకుంటే ఆ ఆలోచన రావడం వ్యర్థమే. నేను టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ చేశాను. చాలా మంది ఎంబిఎ మార్కెటింగ్, హెచ్ఆర్, అక్కౌంట్స్ చేయాలని సలహాలు ఇచ్చారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంబిఎ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ తొలిసారి బ్యాచ్ పెట్టిన సంగతి తెలిసి నేను ఎంపిక చేసుకున్నాను. ఎంబిఎలో ఇంటర్న్‌షిప్ ప్రధాన భాగం. నేను ప్రథమ సంవత్సరం ఇంటర్న్‌షిప్ నిమిత్తమై నా తోటి మిత్రులతో కలిసి రామోజీ ఫిలింసిటీకి వెళ్లాము. అనుకోని కొన్ని కారణాల వల్ల వారు కొనసాగించలేక తిరిగి వచ్చేశారు. నేను ఎంతో అంకిత భావంతో 45 రోజులు కష్టపడి సమయానికనుగుణంగా నాయకత్వ లక్షణాలతో, అంకిత భావంతో ఇంటర్న్‌షిప్ పూర్తిచేశాను. ఎంబిఎలో పారిశ్రామిక పరిశీలన ఎంతో అవసరం (ఇండస్ట్రియల్ విజిట్). దాని నిమిత్తమై మేము మా సీనియర్లతో కలిసి ముంబై వెళ్లాము. నేను పుట్టినప్పటి నుంచి వేరే రాష్ట్రానికి వెళ్లడం అదే తొలిసారి. సీనియర్లతో సమైక్యంగా కలిసి చేసిన ‘ఫెస్ట్’ నాకు ఇప్పటికీ గుర్తుంది. మా పాఠ్యాంశంలో భాగంగా జపనీస్ భాషను ఎంతో ఆసక్తితో నేర్చుకున్నాను. చదువు మాత్రమే మన జీవితంలో ఎదుగుదలకు ముఖ్యం కాదు. దాంతోపాటు మన సంఘంలో జరిగే సమస్యలకు, ప్రకృతి వైపరీత్యాలకు స్పందించడం కూడా ముఖ్యమే. ప్రకృతికి దగ్గరగా మెదలడం కూడా ముఖ్యమే. మనం ఎంత ఎదిగినా కూడా మనం పుట్టి పెరిగిన మన జన్మభూమిని. అందులోని శాస్త్ర విజయాలను మనం మరువకూడదని ఆచార్య ఎస్.టేకి సార్ బోధించిన విషయాలు ఇంకా మననంలోనే ఉన్నాయి. ఎంబిఎ, ఎంకాం. విభాగ అధ్యాపకులు మమ్మల్ని విద్యార్థులుగా మాత్రమే కాకుండా సొంత బిడ్డల్లా మా వెంట ఉండి పాఠ్యాంశాలల్లో మాకున్న సందేహాలను తీర్చడం మాత్రమే కాకుండా, మా తదుపరి జీవితంలో మేము ఏదిశగా అడుగులు వేస్తే అభివృద్ధి సాధించగలమో తెలిసిన నిపుణులు మా అధ్యాపకులు. గెస్ట్ లెక్చర్ ప్రోద్బలంతో ‘థామస్ కుక్ ఇండియా లిమిటెడ్’లో ఎంపికలు జరుగుతున్నట్లు విని ఇంటర్వ్యూకు హాజరయ్యాను. ఇంటర్వ్యూలో ఎంపికై మూడున్నరేళ్లు విధులను సక్రమంగా నిర్వహిస్తున్నాను. విద్యాపరంగా నైతిక విలువలు నేర్పిన నా అధ్యాపకులందరికీ నా జీవిత కాలం రుణపడి ఉన్నాను. మీ విద్యాప్రయాణంలో అధ్యాపకులను వెలుగుగా మలచుకొని మీ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేటి విద్యార్థులను సూచిస్తున్నాను. మన ‘ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం’ అత్యుత్తమమైన ఎంపిక.

**టి.నవీన్‌రాజ్, పూర్వ విద్యార్థి**
**ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం**

# హాస్టల్‌ను పరిశీలించిన రిజిస్ట్రార్ అశోక్



**07.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వసతి గృహాలను రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ ఆదివారం పరిశీలించారు. వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ర్యాగింగ్ రహితంగా హాస్టల్స్ ఉండాలని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను సహోదరులాగా ఆదరించి విద్య అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తూ సహకరించాలని తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ ఆరంభించిన నాటి నుండి నేటి వరకు ఒక్క ర్యాగింగ్ కేసు కూడా నమోదు కాలేదని ఇటువంటి మంచి వాతావరణాన్ని విద్యార్థులు కొనసాగిస్తూ జీరో పర్సెంట్ ర్యాగింగ్ క్యాంపస్‌గా ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం, ఆహారపు నాణ్యత తదితర వసతులపై ఆరా తీసారు. హాస్టల్ లోని వై-ఫై సదుపాయం కల్పించాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డా ఎన్.ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

# నన్నయ విద్యార్థులకు ఓపెన్ క్లాసులు



యూనివర్సిటీ విద్యార్థులకు ఓపెన్ క్లాస్ నిర్వహిస్తున్న దృశ్యం

**13.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఓపెన్ క్లాస్ నిర్వహించారు. రాజమండ్రి రూరల్ పిడింగొయ్య గ్రామంలో నిర్వహించిన ఈ ఓపెన్ క్లాసులలో ఎంకాం, మేనేజ్‌మెంట్ స్టడీస్, గేమ్స్ మరియు టూరిజం అండ్ హాస్పిటాలిటీ విద్యార్థులకు ఆటలు పాటలు విజ్ఞాన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ అండ్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఆచార్య ఎస్.టేకి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన విద్యా విధానాలు, నూతన ఆలోచనలతో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఎంతో ఆసక్తిని చూపిస్తూ సహకరిస్తున్నారని అన్నారు. ఇటువంటి తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, ఒత్తిళ్లు దూరమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 10,11 తేదీల్లో నిర్వహించే సైన్స్ లెక్చర్ వర్క్ షాప్ బ్రోచర్ ఆవిష్కరణ



వర్క్ షాప్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

**13.02.21 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రెండు రోజుల నేషనల్ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్ షాప్‌ను ‘జీవక్రియ-భావనలు, నియంత్రణ మరియు అనువర్తనాలు’ అనే అంశంపై నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. 10,11 తేదీలలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ వారు నిర్వహించే ఈ లెక్చర్ వర్క్‌షాప్‌కు కన్వీనర్‌గా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆచార్యులు కె.మురళీధర్, కోఆర్డినేటర్ గా స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి డా.పి.విజయనిర్మల వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో జీవక్రియ భావనలు, ఎంజైములు, జీవక్రియ యొక్క హార్మోన్ల నియంత్రణ అనే అంశాలపై ఆచార్య కె.మురళీధర్ ఉపన్యసిస్తారని, పర్యావరణ కారకాలలో జీవక్రియ మార్పులు, మొక్కల ఇంద్రియాలు అనే అంశంపై ఆచార్య పి.బి.కవికిషోర్, క్యాన్సర్ కణాలలో జీవక్రియ మార్పులు అనే అంశంపై డా.విశ్వనాథ్ పాట్వాలా, జీవక్రియ మార్పులు, భావనలు కాటాబోలోమిక్స్ అనే అంశంలపై ఆచార్య సి.వెంకట రమణ ఉపన్యసిస్తారని అన్నారు. సైన్స్ విద్యార్థులంతా దీనిని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, విభాగాధ్యాపకులు డా.పి.విజయనిర్మల, డా.డి.కళ్యాణి, డా.ఐ.జె.ఎన్.పద్మవతి, డా.కె.కమలాకర రావు, డా.కె.సతీష్ కుమార్, డా.జె.బి.చంద్రమౌళి, డా.ఎస్.మురలిమోహన్, డా.డి.ఎన్.ఆర్.ఎస్ ప్రకాష్, డా.డి.శ్రీధర్ పాల్గొన్నారు.

# ఫిజిక్స్ అధ్యాపకురాలు రాజ్యలక్ష్మికి అరుదైన గౌరవం



రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న వీసీ జగన్నాథరావు

**08.02.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఫిజిక్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మికి అరుదైన గౌరవం దక్కిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆమెను సన్మానించి అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ వారు ప్రచురించిన ‘కోవిడ్-19 అండ్ ఇట్స్ ఇంపాక్ట్’ అనే పుస్తకానికి లీడ్ ఎడిటర్‌గా డా. రాజ్యలక్ష్మి వ్యవహరించారని అన్నారు. ఐ ఎస్ బి ఎన్ నెంబర్‌తో ప్రచురించబడిన ఈ పుస్తకంలో అన్ని విభాగాలకూ చెందిన 34 చాప్టర్లు ఉన్నాయన్నారు. దీనిలో 25వ చాప్టర్‌కు రాజ్యలక్ష్మి ఎడిటర్‌గా ఫిజికల్ అండ్ స్టాటస్టిక్స్‌లో పది ఆర్టికల్స్‌ను రాశారని తెలిపారు. ఈ పుస్తకానికి సంబంధించి డా.రాజ్యలక్ష్మికి ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డులు, అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ 2021, బెస్ట్ ఎడిటర్ అవార్డులు దక్కాయని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్, ప్రిన్సిపాల్ డా. రమణేశ్వరి, ఫిజిక్స్ విభాగ అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.



# విశ్వవిద్యాలయ పరీక్షా విభాగం

(UNIVERSITY EXAMINATION SECTION)

ఉభయగోదావరి జిల్లాలలోని విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ, పీజీ, ఎడ్యుకేషన్, న్యాయ, వ్యాయామ కళాశాలలోని పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల ప్రకటన, యోగ్యతాపత్రాలను అందించుట వంటి కార్యక్రమాలను విశ్వవిద్యాలయ పరీక్షా విభాగం నిర్వహిస్తుంది. ఉభయ గోదావరి జిల్లాలలోని 450 కళాశాలలలో, విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఇంజినీరింగ్, ఫార్మసీ, కాకినాడ - తాడేపల్లిగూడెం పి.జి.సెంటర్ లోని కోర్సులకు... వీటన్నిటికీ విశ్వ విద్యాలయ పరీక్షా విభాగం పరీక్షలను నిర్వహిస్తుంది. ప్రతిఏడాదీ నాన్ అటానమస్ కళాశాలలకు ప్రతి సెమిస్టర్లో లక్ష మంది రెగ్యులర్ విద్యార్థులకు, యాభై వేల మంది విద్యార్థులకు బాక్‌లాగ్ పరీక్షలు ప్రతి ఆరు నెలలకూ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించడం, వాటి మూల్యాంకనం, మార్క్ లిస్ట్, యోగ్యతా పత్రాలు అందించడం వంటి కార్యకలాపాలను విశ్వ విద్యాలయ పరీక్షా విభాగం ఎంతోమంది బోధనేతర సిబ్బంది పరిశ్రమతో సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఉంటుంది.











## కార్య నిర్వహణ

- పరీక్షల తేదీలను నిర్ణయించుట.
- పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయుట.
- పరీక్షలను నిర్వహించుట.
- మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు, మూల్యాంకన నిర్వహణ.
- పరీక్ష ఫలితాల ప్రకటన
- యోగ్యతా పత్రాలు అందచేయుట.
- అటానమస్ కళాశాలలకు యోగ్యతా పత్రాలు అందజేత.
- ఉభయగోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు మైగ్రేషన్, మార్క్ లిస్ట్, సర్టిఫికెట్స్ అందించుట.
- ప్రతి ఏడాది స్నాతకోత్సవ నిర్వహణ.
- పరీక్షా సమయంలో ఆకస్మిక కళాశాలల తనిఖీ బృందాలను ఏర్పాటు చేయుట.
- సమర్థవంతంగా పరీక్షలను నిర్వహించడానికి పరిశీలకులను నియమించుట.
- తత్కాల్ విధానంలో వేగంగా యోగ్యతాపత్రాలను అందించుట.





## ఏడాది చివరిలో స్నాతకోత్సవం

కోవిడ్ సమయంలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించగలిగాం. కోవిడ్ బాధితులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారికి న్యాయం చేశాం. ఇలా విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నాం. 2021 స్నాతకోత్సవం ఈ ఏడాది చివరికి జరపటానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

**- డాక్టర్ ఎ.మట్టారెడ్డి , డీన్, పరీక్షా విభాగం.**

## భౌతిక దూరాన్ని పాటిస్తూ పరీక్షలు

కోవిడ్ సమయంలో భౌతికదూరాన్ని పాటిస్తూ హైపోక్లోరైడ్ ద్రావణంతో పిచికారి చేయించి, పరీక్షలను నిర్వహించాం. వృథా కాకుండా తర్వాతి కోర్సులకు వెళ్ళటానికి శాయశక్తుల కృషిచేశాం. సర్టిఫికెట్స్‌ను సకాలంలోనే అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. పరీక్షా విభాగానికి సంబంధించి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చూస్తున్నాం.

**-ఎస్. లింగారెడ్డి.** నియంత్రణాధికారి, విశ్వవిద్యాలయ పరీక్షావిభాగం.















డాక్టర్ డి.కళ్యాణి, అసోసియేట్ డీన్



బి. విజయకుమారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్



వి.ఎ.ఎం.జ్యోతి, సిస్టమ్ మేనేజర్ కంప్యూటర్ ప్రోగామర్



జె.గౌతమ్ నాయుడు, సీనియర్ అసిస్టెంట్

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in